తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, ఫిబ్రవరి 1, 2025 | సంపుటి-1 సంచిక-51 పేజీలు - 09
The Largest Readers Local Digital





# ఛీ..ఛీ.. ఇదేం రాజకీయం!

## కుర్చీల కోసం కుస్తీపాట్లు

- వేదిక ఏదైనా ఆధిపత్యం కోసం ఆగచాట్లు
- నర్సాపూర్ నియోజకవర్గంలో పరువు తీస్తున్న నేతలు
- ప్రజల ఛీత్కారానికి గురవుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
- ప్రొటోకాల్ పేరుతో రచ్చరచ్చ
- వ్యక్తిగత దూషణలకు దిగుతున్న నేతలు
- గాలికి వదిలేసిన ప్రజా సమస్యలు

వివరాలు 2లో



కుర్చీల కోసం కుమ్ములాటలు.. ప్రొటోకాల్ నాదంటే.. నాదని రగడ.. ఏ గ్రామం వెళ్ళినా.. ఏ కార్యక్రమంలో పాల్గొన్నా ప్రజా సమస్యల కంటే ఆధిపత్యం కోసం ఆరాటం.. నేతల మధ్య నెలకొన్న కుర్చీ పోటీ కార్యకర్తల మధ్య గొడవలకు కారణమవుతోంది.. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత గల అధికార పార్టీ.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిలదీయాల్సిన ప్రతిపక్ష పార్టీలో కొనసాగుతున్న నేతల మధ్య ప్రొటోకాల్ లొల్లి బజారున పడుతుంది.. ఇదంతా గమనిస్తున్న ప్రజలు ఛీఛీ.. ఇదేం రాజకీయమంటూ చీదరించుకుంటున్నారు.. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య నెలకొన్న కుర్చీ కుమ్ములాటలు నెలకొన్నాయి... పార్టీల మధ్య విమర్శలు పోనుపోను వ్యక్తిగత విమర్శలకు దారి తీస్తోంది.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

# నా దెబ్బకు కాంగ్రెస్ తట్టుకోలేదు!

## నేను మౌనంగా ఉంటే తమాషా చేస్తుండ్రు



- తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారు
- కాంగ్రెసోళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారు..
- ఫిబ్రవరిలో భారీ సభ పెడతా..
- జహీరాబాద్ బీఆర్ఎస్ నేతలతో మాజీ సీఎం కేసీఆర్

8

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని.. తాను మౌనంగా ఉన్నా.. అన్నీ గంభీరంగా చూస్తున్న.. నేను కొట్టే దెబ్బకు కాంగ్రెస్ తట్టుకోలేదని మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్ లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు.

- ఝరాసంగం, (సిరిన్యూస్)

## నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి
- ఆధునిక సాంకేతికత వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి
- కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

7






# కాలువల కబ్జాలను సహించం!

- తెల్లాపూర్‌లో చెరువులు, కాలువలను కాపాడాలి
- చెరువులు, కాలువలపై తక్షణమే నివేదిక ఇవ్వాలి
- కబ్జాకు గురి చేసే వారిపై కఠిన చర్యలు
- ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశం

2

సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల తెల్లాపూర్‌లో కాలువల కబ్జాపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు సిరి దినపత్రికలో తెల్లాపూర్‌లో కాలువలు కబ్జా...రెచ్చిపోతున్న రియల్ మాఫియా...సిరిమయ కుంట ఖతం అనే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి తెల్లాపూర్ ప్రాంతంలోని మూడు ప్రధాన చెరువుల అభివృద్ధి, పరిరక్షణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

-సంగారెడ్డి, (సిరిన్యూస్)



ప్రజలను మోసం
# చేయడంలో కేసీఆర్ దిట్ట

- రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ ముందుకు
- పదేళ్ల కాలం సీఎంగా కేసీఆర్ చేసిందేమీ లేదు
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

6




# ఛీ..ఛీ.. ఇదేం రాజకీయం!

## కుర్చీల కోసం కుస్తీపాట్లు

- వేదిక ఏదైనా ఆధిపత్యం కోసం ఆగచాట్లు
- నర్సాపూర్ నియోజకవర్గంలో పరువు తీస్తున్న నేతలు
- ప్రజల ఛీత్కారానికి గురవుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
- ప్రొటోకాల్ పేరుతో రచ్చరచ్చ
- వ్యక్తిగత దూషణలకు దిగుతున్న నేతలు
- గాలికి వదిలేసిన ప్రజా సమస్యలు

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య ప్రొటోకాల్ రగడ రానురాను అసహ్యంగా మారుతుందని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారిక, అనధికారిక కార్యక్రమం ఏదైనా ప్రజా సమస్యలు పక్కనబెట్టి కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వేదికలపై కుర్చీ కుమ్ములాటలే అధికంగా ఉంటున్నాయి. ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న కాంగ్రెస్ ప్రజలకు మేలైన పాలన అందుతుందా లేదా అనేది పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం లోటుపాట్లను ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో నిలదీస్తూ ప్రజలకు అందించేలా చూడాల్సిన ప్రతిపక్ష పార్టీ సైతం ప్రొటోకాల్ కోసం పాకులాడడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపొందడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక్కడి కాంగ్రెస్ నేతలు అన్నింటా తామై వ్యవహారం కొనసాగిస్తున్నారు. దీంతో ప్రతీ ప్రజా కార్యక్రమాల్లో వేదికపై కాంగ్రెస్ నేతలు ఆసీనులు కావడంతో బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం చెప్పడం, మా ప్రభుత్వ కార్యక్రమాల్లో తాము కచ్చితంగా పాల్గొంటామని కాంగ్రెస్ నేతలు చెప్పడంతో రభస చోటు చేసుకుంటుంది. మంత్రుల పర్యటనలో సైతం వారిముందే ప్రొటోకాల్ పంచాయతీ ఎక్కువవుతోంది. మంత్రి పర్యటన చేసినప్పుడు కాంగ్రెస్ ముఖ్య నేతలు కార్యక్రమాలకు హాజరుకావడం సహజంగా జరుగుతోంది. అయితే వేదికపై వారు కూడా ఆసీనులు కావడంతోనే అసలు సమస్య ఉత్పన్నమవుతోంది. దీన్ని బీఆర్ఎస్ నేతలు ఎండగడుతూ నిలదీస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ళ పాటు సొంత పార్టీ వాళ్ళకే ప్రాధాన్యత ఇవ్వలేదా అంటూ కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యేను గౌరవిస్తున్నామని, మా పార్టీ నేతల వెంట మేము వస్తే వారికేం ఇబ్బంది అంటూ ప్రశ్నిస్తున్నారు. చివరికి ప్రొటోకాల్ ఉన్న నేతలు హాజరైనా బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారనేది కాంగ్రెస్ నాయకుల వాదన. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా నియోజకవర్గాల్లో తమ పార్టీ ఎమ్మెల్యేలకు తగిన గౌరవం ఇవ్వడం లేదనేది బీఆర్ఎస్ నేతలు నిలదీస్తున్నారు. ఇటీవల ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా స్థాయి హోదా కలిగిన మహిళా నేతను సైతం ప్రొటోకాల్ విషయంలో బీఆర్ఎస్‌కు చెందిన మహిళా నాయకురాలే అవమానపర్చే విధంగా వ్యవహరించడంతో తీవ్ర విమర్శలకు గురయ్యారు. దీంతో నియోజకవర్గంలో రెండు పార్టీల గ్రాఫ్ తగ్గిపోతుందనేది నిజం.

## వ్యక్తిగత దూషనలతో పరువు తీస్తున్నారు

ప్రజా సేవ చేయడానికి రాజకీయ నేతలుగా ఎదిగిన వాళ్ళు ప్రజల ముందే వాదులాడుకోవడంతో విమర్శలకు గురవుతున్నారు. ప్రజాక్షేత్రంలో ప్రతి ఒక్కరికి విమర్శ, ప్రతివిమర్శ చేసే అధికారం ఉంటుంది. పార్టీ రాజకీయాల పరంగా ఎవరెన్ని విమర్శలు చేసినా వారి పార్టీ మనుగడ కోసమో, ఉనికి కోసమే చేస్తుంటారు. అయితే పార్టీల ప్రమేయమే కాకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడుతుండడంతో ప్రజల చీత్కారానికి గురవుతున్నారు. వ్యక్తిగత కుటుంబ సభ్యుల జోలికి వెళ్ళకుండా ఆరోగ్యకరమైన వాద, ప్రతివాదనలు చేయాలి తప్ప రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేని కుటుంబ సభ్యులను, వారి వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సిన రాజకీయ నాయకులు ప్రజల ముందే అభాసుపాలవుతున్నారు. మరీ ముఖ్యంగా నర్సాపూర్ నియోజకవర్గంలో రోజురోజుకు ప్రొటోకాల్ వ్యవహారం రచ్చకీడ్చుతున్నారు. దీంతో ప్రజల నుండి తీవ్ర స్థాయిలో విమర్శలకు గురవుతున్నారు. ఇదే తంతు ఇలాగే కొనసాగితే నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను ప్రజలు చీదరించుకునే దుస్థితి ఏర్పడుతుందని రెండు పార్టీల కార్యకర్తలు వాపోతున్నారు.



# కాలువల కబ్జాలను సహించం!

## తెల్లాపూర్‌లో చెరువులు, కాలువలను కాపాడాలి

- చెరువులు, కాలువలపై తక్షణమే నివేదిక ఇవ్వాలి
- కబ్జాకు గురి చేసే వారిపై కఠిన చర్యలు
- ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశం

సిరి ఎఫెక్ట్

**సంగారెడ్డి, జనవరి 31(సిరిన్యూస్)**: సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండల తెల్లాపూర్‌లో కాలువల కబ్జాపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు సిరి దినపత్రికలో తెల్లాపూర్‌లో కాలువలు కబ్జా...రెచ్చిపోతున్న రియల్ మాఫియా...సిరిమయ కుంట ఖతం అనే కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్రాంతి తెల్లాపూర్ ప్రాంతంలోని మూడు ప్రధాన చెరువుల అభివృద్ధి, పరిరక్షణ, నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరిచే అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. చెరువుల ప్రస్తుత స్థితిగతులను అధ్యయనం చేసి, వాటి పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురిలతో కలిసి సమీక్షించారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు, నీటి వనరులను పరిరక్షించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. వాటిపై అక్రమ ఆక్రమణలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించా రు. చెరువులకు అనుబంధంగా ఉన్న ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్), బఫర్ జోన్ పరిధులను గుర్తించి ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్య లు తీసుకోవాలన్నారు. గతం లో చెరువుల నీటి నిల్వ స్థాయిలు, ఆక్రమణ పరిస్థితులు, పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయనే సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. చెరువుల అసలు పరిమాణం, ప్రస్తుత స్థితిని పోల్చి డిజిటల్ మ్యాప్స్, సర్వే డేటా ఆధారంగా పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెల్లాపూర్ ప్రాంతం హెచ్ఎండిఏ పరిధిలోని భవనాల అనుమతులను చాలా జాగ్రత్తగా పరిశీలించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎవరైనా నిబంధన లు అతిక్రమించి ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్ఎండిఏ, రెవె న్యూ, నీటిపారుదల శాఖలు కలిసి సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ సూచించారు. నీటి పారుదలశాఖ ఈఈ జయభీమ్ , ఆర్డీఓ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**కౌడిపల్లి జనవరి 31 (సిరి న్యూస్)** బొలెరో వాహనం టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న ఓ వ్యక్తి నీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో స్థానిక ప్రభుత్వాసుపత్రి ముందు చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మద్దెల రాములు (50) హైదరాబాద్ కు చెందిన శేరి దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం లో పనిచేస్తున్నాడు.రోజు మాదిరిగా మధ్యాహ్నం తన టీవీఎస్ ఎక్సెల్ పై ఇంటికి వచ్చి భోజనం చేసి తిరిగి వెళుతుండగా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో రాములకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ లో మెదక్ ప్రైవేట్ ఆసుపత్రికీ తరలించగా చికిత్స పొందుతూ రా ములు మృతి చెందాడు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు .



# శ్రీ ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు హరీష్ రావుకు ఆహ్వానం

**కౌడిపల్లి జనవరి 31 (సిరి న్యూస్)** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించేందుకు తిమ్మాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి తో కలిసి హైదరాబాద్ సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, గౌడ సంఘం నాయకులు సారా రామ గౌడ్, కిషోర్ గౌడ్, అంజా గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గుజరాత్‌లో గుడి చంద్ర శేఖర్‌కు

# ఘన సన్మానం

**పెద్ద శంకరం పేట, జనవరి 31 (సిరి న్యూస్):** స్థానిక శ్రీ రామాలయ అర్చకులు, పట్టణ పురోహితులు, రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్రశేఖర్ కు గుజరాత్ లోని అహ్మదాబాద్ సబర్మతి ఆశ్రమం నందు శుక్రవారం నాడు ఘన సన్మానం జరిగింది. రుద్ర పరిషద్ అందోల్ శాఖ ఆద్వర్యం లో సంఘ సభ్యులు గత 10 రోజులుగా గుజరాత్ జ్యోతిర్లింగాల దర్శనంతోపాటు లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు, అభిషేకములు, పారాయణాలు నిర్వహించడం చేస్తున్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు గుడి. రాఘవేంద్ర చారి, జోషి, శేషాద్రి శర్మ, భుజంగ శర్మ, గుడి శ్రీనాథ్, వేద పండితులు జోషి ఆదిత్య శర్మ, రామేశ్వర్ రావు శర్మ, మహిళా సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శాసనమండలి డిప్యూటీ స్పీకర్‌కు ఆహ్వానం

**మనోహరాబాద్, జనవరి 31 సిరి న్యూస్** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈ నెల 3 న ఆలయ గర్భగుడి గడప ప్రతిష్టాపన ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్టాపన ఉత్సవానికి హాజరుకావాలని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజును శుక్రవారం కాలకల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కరాటే మల్లేష్, ఉపాధ్యక్షుడు నరేష్ లతోపాటు సంఘం సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అలాగే రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి, రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఉమ్మడి మండల సొసైటీ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి ,రంగయ్యపల్లి తాజా మాజీ సర్పంచ్ నాగభూషణం, మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కూతురా నరేష్ లతోపాటు పలువురు నాయకులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నత్తి బాలరాజు, ఊట్ల నాగరాజులు ఉన్నారు.



# పోచమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం

## ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**పెద్ద శంకరంపేట, జనవరి 31 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఉదయం నుండి ఆలయంలో యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ముందు ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. అమ్మవారిని అందంగా పలు రకాల పూలతో అలంకరించడంతో పాటు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఖేడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ షెట్కార్ తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, నాయకులు గ్రామ పెద్దలు మురళి పంతులు, సురేందర్ రెడ్డి, నారా గౌడ్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్, సుభాష్ గౌడ్, గంగారెడ్డి, దత్తు, ఆలయ కమిటీ బాధ్యులు ఫణి కుమార్, కుమ్మరి మల్లేశం. సుభాష్, హరి ప్రసాద్ గౌడ్, సాయిలు, సతీష్ గౌడ్, అధిక సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



# సైన్స్ టాలెంట్ టెస్ట్‌నందు వెల్దుర్తి విద్యార్థుల ప్రతిభ

**వెల్దుర్తి, జనవరి 31 సిరి న్యూస్ :**మండల స్థాయిలో శుక్రవారం రోజు నిర్వహించిన భౌతిక రసాయనిక, సైన్స్ టాలెంట్ టెస్ట్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు . వీరిని మండల విద్యాధికారి అభినందించారు. సైన్స్ టెస్ట్ లు విద్యార్థుల విద్యా పనితీరును మెరుగుపరచడానికి, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి, వారిలో తార్కికం అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. మూఢనమ్మకాలను పారద్రోలేందుకు సైన్స్ పై అవగాహనే ముఖ్యమని మండల విద్యాధికారి ఏ.యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య పాల్గొన్నారు. మండల సాయి భౌతిక రసాయన టాలెంట్ టెస్టులో మొదటి బహుమతి జె. శ్రీచరణ్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి, రెండవ బహుమతి హెచ్.చంద్రవర్ధన్ గౌడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి, మూడవ బహుమతి వి. కార్తీక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుక్కునూరు, విద్యార్థులు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాల ఉపాధ్యాయులు వి. వెంకటస్వామి, సిహెచ్. చార్లెస్, అక్బర్, సోనీ, ఈ. పోచయ్య, కే.పద్మారావు, ఎల్. చందర్ పాల్గొనడం జరిగింది.




# జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా యస్.పి. సి హెచ్. రూపేష్

**సంగారెడ్డి, జనవరి 31 (సిరి న్యూస్):** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (ఫిబ్రవరి 1వ తేది నుండి 28 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి.చెన్నూరి రూపేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సత్ప్రవర్తనతో మెలగాలి

## సీపీ అనురాధ

**సిద్దిపేట, జనవరి 31 (సిరి న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట సీపీ అనురాధ అన్నారు.కేడి, డీసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్నవారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మీ ప్రవర్తనను బట్టి మీపై ఉన్న షీట్స్ క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. సస్పెక్ట్ ల వివరాలు ఎక్కడ ఉంటున్నారు ఏం చేస్తున్నారు ప్రస్తుతం వారి జీవన విధానం గురించి తదితర అంశాలు తెలుసుకున్నారు. ఇప్పటినుండి సత్ప్రవర్తనతో ఉండాలని కుటుంబంలో సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న సాయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందని సస్పెక్ట్ ల పై హిస్టరీ షీట్స్ మెయిన్టెన్ చేస్తున్నామన్నారు. ఎటువంటి గొడవలు సృష్టించడం గాని, వేరే వ్యక్తులను రెచ్చగొట్టడం వంటివి చేయకూడదని శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్చకు భంగం కలిగే లాగా ప్రవర్తించ కూడదని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదని, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని మరియు చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడును ని, నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు.



## ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గం

**సదాశివపేట జనవరి 31 (సిరి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ రావడం జరిగింది. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మడుపతి అడివయ్య స్వామి, కార్యదర్శిగా రాజశేఖర్ శర్మ, కోశాధికారిగా మడుపతి శంభుప్రసాద్ స్వామి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన ధూప దీప నైవేద్య అర్చకులు అందరూ కూడా పాల్గొని ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి ఆశయాలకు తోడ్పాడతామన్నారు.



## నూతన ఉస్మానియా హాస్పిటల్ శంకుస్థాపన

### ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 31 (సిరి న్యూస్)** గోషామహల్ నియోజకవర్గంలో శుక్రవారం, తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి కొత్త ఉస్మానియా దావకానను గోషామహల్ లో 26,ఎకరాల విస్తీర్ణంలో,2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక వైద్య సాంకేతికతో, కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే విధంగా కొత్త ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ దామోదరా రాజనర్సింహ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సహచర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## గద్దర్ జయంతి

**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సంఘం జిల్లా కార్యాలయంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ 77వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పంబల దుర్గాప్రసాద్, గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, బహుజన నాయకులు గోపులారం ప్రేమానందం, ఎంపీటీసీ నందకిషోర్, జిల్లా కార్యదర్శి జోగ్యల్ల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, సాగర్, ప్రమోద్, రమేష్,శేఖర్, సదానందం, సురేష్ పాల్గొన్నారు.



# సరకొత్త డెస్టీనీ 125ని లాంచ్ చేసిన హీరో మోటోకార్ప్

- ప్రారంభించిన శ్రీ వెంకన్న మోటార్స్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 31 సిరి న్యూస్:** వరల్డ్ నంబర్ వన్ టూవీలర్ తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ సరికొత్త డెస్టినీ 125 వాహనాన్ని గురువారం రాత్రి లాంచ్ చేసింది. రామచంద్రాపురం పరిధిలోని భీరంగూడ శ్రీ వెంకన్న మోటార్స్ షోరూమ్‌లో డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి కొత్త డెస్టినీ వెహికిల్‌ను కస్టమర్ల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అర్బన్ మొబిలిటీ రంగంలో కొత్త డెస్టినీ 125 విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోందని అన్నారు. ఇండస్ట్రీ ఫస్ట్ ఫీచర్లతో అత్యధిక మైలేజీ ఇచ్చే విధంగా డెస్టినీ మార్పు చేయబడిందని, అన్ని వర్గాల కుటుంబాలకు సౌలభ్యంగా, మోడర్న్ రైడింగ్ ప్రియులకు అనుగుణంగా డెస్టిని సుస్థిరతను సంపాధించుకోనుం దని పేర్కొన్నారు. బ్లూటూత్ కనెక్టివిటీ, డిజిటల్ స్పీడో మీటర్, టర్న్ బై టర్న్, నావిగేషన్, ఈకో ఇండికేటర్, రియల్ టైమ్ మైలేజ్ డిస్ప్లే, లో ఫ్యూయల్ సూచికలతో పాటు స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ, సులువుగా యాక్సెస్ చేసే విధంగా కాల్ రిజిస్టర్, ఇతర అలర్ట్స్ అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. కొత్త డెస్టినీ 125 వీఎక్స్, జెడ్ఎక్స్, జెడ్ఎక్స్ ప్లస్ మూడు వేరియంట్లలో అందుబాటులో




ఉన్నాయని, వెంకన్న మోటార్స్ షోరూమ్‌లో కస్టమర్లు బుకింక్స్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లాంచ్ కార్యక్రమంలో మేనేజర్ మహేందర్ రెడ్డి, సేల్స్ మేనేజర్ ధర్మతేజ, వెంకన్న పాల్గొన్నారు

# శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**చేగుంట, జనవరి 31 సిరి న్యూస్**

మాఘ అమావాస్య పురస్కరించుకొని చేగుంట మండల పరిదిలోని కర్ణాలపల్లి గ్రామంలో ఉన్నటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి,,శ్రీ రేణుక మత భవాని మాత అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్, సంద్రుగు శ్రీకాంత్, వెంగళరావు, బాలిరెడ్డి, మోహన్ నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షులు రామా గౌడ్, కిషన్ గౌడ్ పాల్గొన్నారు.



# డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామ ప్రజలకు తక్షణమే ఇవ్వాలి



**అందోల్, జనవరి 31 సిరి న్యూస్** అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న అందోల్ లో డబుల్ బెడ్ రూమ్ లేనివారికి ఇవ్వాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాలూకా లక్ష్మణ్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు సర్వే లో డబ్బుల్ బెడురూమ్ వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ లో ఎలా పేర్లు వస్తాయి అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు తాలూకా లక్ష్మణ్ మండిపడ్డారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్లు పేదవారికి ఇవ్వకుండా వచ్చిన వారికీ మళ్ళీ మళ్ళీ లిస్టులో పేర్లు వచ్చాయి, కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి కడుపు కొడుతుంది అని బిఆర్ఎస్ నాయకుడు తాలూకా లక్ష్మణ్ ప్రభుత్వం మీద ఫైర్ అయ్యాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4000పింఛన్ ఇస్తాను చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదు. ఈసారి గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరేస్తామని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పడంసారికదాని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన పథకాలు ఎక్కడ పోయాయి అని తాలూకా లక్ష్మణ్అన్నారు.

# పెద్దశంకరంపేటలో డప్పుల ప్రదర్శన ర్యాలీ

**పెద్ద శంకరంపేట, జనవరి 31 (సిరి న్యూస్):** ఈనెల 7 వ తేదీన హైదరాబాదు లో నిర్వహించే లక్ష డప్పుల ప్రదర్శనకు ముందస్తు ఏర్పాట్లులో భాగంగా పెద్ద శంకరంపేట లో శుక్రవారం ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో 100 డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. పెద్ద శంకరంపేట మండలం తరపున లక్ష డప్పుల ప్రదర్శన కోసం సంఘీభావం ఈ ప్రదర్శన ఏర్పాటుఆవశ్యకతను చేశారు. కాగా ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు జంగం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాందేడ్ దుర్గయ్య, మండల అధ్యక్షుడు రోమాల సాయిలు, బాధ్యులు మాణిక్యం, సంగయ్య, తుకారాం, నాగరాజు, సురేష్, పాండు, బేతయ్య,



కిష్టయ్య, ఆయా గ్రామాల బాధ్యులు, డప్పుల ప్రదర్శనలో పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**గుమ్మడిదల,జనవరి 31 సిరి న్యూస్** గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్ ను సహకార సంఘం అధ్య క్షులు నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా గుమ్మడిదల రైతుసంఘం చైర్మన్ అమ్మగారి సదా నాద్ రెడ్డి, దేవాదాయ కమిటీ చైర్మన్ మదుల బాల్ రెడ్డి, గ్రామ రోహి తుడు శంకర్ శర్మ,ఉపాధ్యక్షులు ఎస్.దయాకర్ రెడ్డి, డైరెక్టర్ పి.విజయ, యం.బాల్రెడ్డి, వాసుదేవ రెడ్డి, యస్.ధర్మా రెడ్డి, డి. శ్రీనివాస్, జి. జయశంకర్ గౌడ్, యన్.యాదయ్య, బి లక్ష్మి, ఇ.నర్సయ్య, జి.శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థుల నైపుణ్యత వెలికితీతకే టాలెంట్ టెస్ట్ లు

### మండల విద్యాధికారి బాలరాజు

**కౌడిపల్లి జనవరి 31 (సిరి న్యూస్)** విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యతను వెలికి తీయడానికి పోటీ పరీక్షలు దోహదపడతాయని మండల విద్యాధికారి బాలరాజు పేర్కొన్నారు శుక్రవారం మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టును శుక్రవారం మండల కేంద్రమైన కౌడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. పోటీ పరీక్షలో మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముట్రాజ్ పల్లి, రెండవ బహుమతి జడ్ పి హెచ్ఎస్ తునికి, మూడవ బహుమతి కౌడిపల్లి ఎస్టి రెసిడెన్షియల్ విద్యార్థులు గెలు పొందడం జరిగిందని మండల విద్యాధికారి బాలరాజు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



## గంజాయి అమ్మకందారుడికి జైలు

### రూ. 25 వేల జరిమానా

**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 2009లో ఐదు కిలోల గంజాయి అమ్మకాలు చేపడుతు పట్టుబడిన మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్ కేసులో శుక్రవారం సంగారెడ్డి పస్టుకాస్ అడిషనల్ జి ల్లా సేషన్ కోర్టు న్యాయమూర్తి కె. జయంతీ ఐదేళ్లు జైలు శిక్ష, రూ. 25 వేల జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే...2009 సంగారెడ్డి నవాబ్‌గడ్డ ప్రాంతంలో రౌడీ షీటర్‌గా ఉంటూ గంజాయి అమ్మకాలు చేపడుతున్న మహ్మమద్ సెమీ అన్సారీ అలియస్ బిలాల్‌ను సంగారెడ్డి ఎక్సైజ్ ఎస్‌హెచ్ఓ (సీఐ) మధాుబాబు ఐదు కిలోల గంజాయితో పట్టుకున్నారు. సీఐ మధుబాబు చార్జిషీట్ వేయడం, కేసును స్వయంగా విచారించడంతో నిందితుడికి శిక్ష పడింది. అప్పటి సంగారెడ్డి సీఐ మధు బాబు ఇప్పుడు ధూల్‌పేట్ ఎస్‌హెచ్ఓగా పని చేస్తున్నారు. సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నుంచి నమోదు చేసిన మూడు కేసుల్లో శిక్షలు పడడం గమర్హం.శిక్ష పడిన బిలాల్‌ను కోర్టు కానిస్టేబుల్ సి.హెచ్.రాములు బిలాల్‌ను జైలుకు తరలించారు. గంజాయి అమ్మకాలు చేపట్టిన వ్యక్తి ఐదేళ్లు శిక్షపడే విధంగా చార్జి షీట్‌ను తయారు చేసిన సీఐ మధాుబాబును ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## కుంభమేళాకు బయలుదేరిన సంగారెడ్డి బార్ అసోసియేషన్

**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు విహార యాత్ర మహా కుంభమేళా ప్రయోగ్ రాజ్ కు బయలు దేరడం జరిగింది. ఈ విహార యాత్రలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డితో పాటు కార్యవర్గ సభ్యులు రమేష్ రాజ్ మరియు వినోద్ కుమార్ వారితోపాటు మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు వెళ్లడం జరిగింది.



# మెనూ ప్రకారం భోజనాలు అందించాలి

- హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి
- టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రిపరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** సంగారెడ్డి పట్టణం శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో గురుకుల పాఠశాల నిర్వహణ, భోజనశాల, హాస్టల్ పరిస్థితులు, వంటి అంశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో వినియోగిస్తున్న బియ్యం, కూర గాయలు, పప్పులు, ఇతర కిరాణా సరుకుల నిల్వలను భద్రపరిచే స్టోర్ రూమును తనిఖీ చేశారు. బియ్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బియ్యం తేమ గురించి ప్రత్యేకంగా ఆరా తీసిన కలెక్టర్, తేమ చేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సరైన రీతిలో నిల్వ చేయాలని సూచించారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు అందించాలని ఆదేశించారు . విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం ఉందో లేదో పరిశీ లించారు. విద్యార్థుల నుండి ఆహార నాణ్యత, రుచిని గురించి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకున్నారు. డైనింగ్ హాల్, కిచెన్ షెడ్యూల్, ఆహారం తయారీ విధానాలు, ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ఆరోగ్యక రమైన వాతావరణాన్ని కల్పించేందుకు హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచా లని సూచించారు. టెన్త్ క్లాస్ విద్యార్థుల ప్రిపరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల్లో మెరుగైన ఫలితాలను సాధించేందుకు విద్యార్థులకు అదనపు సహాయం అందించాలని సూచిం చారు. తహసీల్దార్ దేవదాస్ , ఆర్ సి ఓ గౌతం పాల్గొన్నారు.

# వేప చెట్ల నరికివేత

- పర్యావరణ పరిరక్షణకు తూట్లు
- 15 రోజుల క్రితమే నాలుగు ట్రాక్టర్ల లోడు పట్టివేత
- ఇటుక బట్టీల వారితో అధికారులు వ్యాపారం చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ



**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** .సంగారెడ్డి మండల పరిధిలోని కులబ్ గూర్ గ్రామపంచాయతీ పరిధిలో వేప చెట్టు ను నరికి వేయడం జరిగింది. ఈ ఘటన ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు జరిగింది. ఎవరి అనుమతులు లేకుండా చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు వారికి ఇష్టానుసారంగా అనుకుంటున్నారు. ఈ విషయంపై పంచాయతీ సెక్రటరీ, శారద ను వివరణ కోరగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని సెక్రటరీ శారదా తెలిపారు. గతంలో కూడా ఆరు లక్షల విలువైన చెట్లను నరికివేసి అమ్ముకోవడం జరిగిందని వారిపై కేసు కూడా నమోదు అయ్యింది. ఇక్కడ మాత్రం మధ్యాహ్నం వరకు పత్రికా విలేకరులు ఉన్నా కూడా ఎవరు రాలేదు. పత్రిక విలేకరులు వెళ్లిపోగానే ఇదే అదునగా భావించి వేప చెట్లను నరికి వేయడం జరిగింది. విషయం తెలుసుకున్న పత్రికా విలేకరులు, అక్కడికి వెళ్లి చూడగా, వేప చెట్టును మిషన్తో సగం వరకు కట్ చేయడం జరిగింది. ఇంత జరిగినా కూడా అధికారులు ఏమి పట్టనట్టుగా ఉండడం గమనార్హం. 15 రోజుల క్రితం నాలుగు ట్రాక్టర్లకు టేకు, వేప చెట్లు కొట్టి వేసి అమ్ముకోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులకు తెలియకుండా చెట్లను నరికి వేసి ఇటుకబట్టిలతో వ్యాపారాలు చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణఖేడ్ జనవరి 31 (సిరి న్యూస్)** విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్మెంట్ అసోసియేషన్ నాయకులు శుక్రవారం నాడు వారి కుల సంఘానికి సంబంధించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వకర్మ నాయకులు సాయిలు చారి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, భాస్కర చారి, జిల్లా కోశాధికారి, ప్రభుచారి, రవికుమార్ చారి, అధ్యక్షులు, డాక్టర్ బి రాజయ్య చారి, కార్యదర్శి, మచందర్ చారి, సుదర్శన్ చారి, అశోక్ చారి, తుకారం చారి పాల్గొన్నారు.

## మాల ఉద్యోగుల సదస్సును జయప్రదం చేయాలి

**హత్నూర, జనవరి 31 సిరి న్యూస్ :** మాల ఉద్యోగుల సంఘం జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్కన్న కోరారు. హత్నూర మండలం దౌల్తాబాద్ లో మాలల జిల్లా సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాలల ఐక్యత, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మాల ఉద్యోగుల సంఘం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రమైన సంగారెడ్డి అంబేద్కర్ జిల్లా సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తల్లి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోజిల్లా గౌరవ అధ్యక్షులు మేకల విజయరావు, అనంతరం,శ్రీనివాస్, మోహన్ రాజ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.





## నూతన ఆదర్శ యూత్ ప్రెసిడెంట్ ఎన్నిక

**అందోల్, జనవరి 31 సిరి న్యూస్** ఆదర్శయూత్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ నూతనంగా ఎన్నికయారు. అందోల్ కుమ్మరిగూడెంలో ఆదర్శ యూత్ ప్రెసిడెంట్‌గా జెల్ల భాగయ్య ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా డకూరి సుకుమార్ ఎన్నికయ్యారు. మా పైన నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు గ్రూప్ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## గడ్డపోతారం మున్సిపాలిటీ రికార్డుల తనిఖీ

**ఐడిఏ బొల్లారం, జనవరి 31 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఇటీవల నూతనంగా యార్పాటైన గడ్డపోతారం మున్సిపల్ కార్యాలయాన్ని శుక్రవారం నాడు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికంగా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను తీసుకొని వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. ఆ సమయంలో పలువురు కార్యదర్సులు, అధికారులు వున్నారు.

## బాదం ఆకుపై మార్కండేయుడు

**నారాయణఖేడ్: జనవరి 31 (సిరి న్యూస్)** ప్రపంచ మంతా దేవి యొక్క మహిమాన్వితమైన శక్తితో నడుస్తుందని శ్రీ భక్త మార్కండేయుడు శ్రీ దుర్గా సప్తశతిలో వివరించారు.అటువంటి మహనీయుడు భక్తమర్కండేయుడు జయంతి సందర్భంగా బాదం ఆకుపై మార్కండేయుని చిత్రంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి శుభాకాంక్షలు తెలియజేసినలీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్.







# వైభవంగా పుల్లూరు బండ జాతర

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**సిద్ధిపేట, జనవరి 31 సిరి న్యూస్ ప్రతినిధి** సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న పుల్లూరు బండ జాతర , శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వంగ రాజేశ్వర్ రెడ్డి ఆలయానికి చేరుకున్న వారిని ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ ప్రజలు శాస్త్రోక్తంగా స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని స్వామివారి కృపతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పంట పొలాలు పాడి పశువులు చల్లగా చూడాలని కోరినట్టు తెలిపారు. పుల్లూరు బండ జాతర ఉత్సవాలకు సహకరించినందుకు ఆలయ కమిటీ గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వంగ రాజేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రంగాచారి, ఆలయ కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య, మాజీ సర్పంచ్ పల్లె నరేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ లత వెంకట్ యాదవ్, డైరెక్టర్లు,రాములు,మదం మల్లేశం, యాదగిరి,కనకయ్య,శివ మనీష్ యాదవ్, యోగేష్,రాజు యాదవ్ అనిల్ యాదవ్, అనిల్ రెడ్డి, అజి, మహేష్, నవీన్,అర్జున్,హరీష్ పాల్గొన్నారు.





టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## ప్రజలను మోసం చేయడంలో కేసీఆర్ దిట్ట

**సంగారెడ్డి, జనవరి 31 సిరి న్యూస్:** కేసీఆర్ ప్రజలను మోసం చేయడం లో దిట్ట అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో విలేకర్లతో మాట్లాడారు. సీఎంరేవంత్...ఏడాది కాలం లో సచివాలయంలో రాష్ట్ర అభివృద్ధి కోసం 300 రివ్యూ లు చేశారు. పదేళ్ల కాలం సీఎం గా కేసీఆర్...తెలంగాణ రాష్ట్ర ప్రజల ఖజానా నాశనం చేశాడు. కేసీఆర్ సచివాలయం లో మూడు రివ్యూలైనా చేశావా..?.అసెంబ్లీ పెట్టండి అని ప్రతిపక్ష నాయకుడు అడగాలి.. కానీ ఇక్కడ సీఎం రేవంతే కేసీఆర్ నీ సభకు రండి అని పిలవాల్సి వస్తుంది. పిలిచినా రావడం లేదు..ఆఖరికి స్పీకర్ చెప్పినా రాకపోతే ఎట్లా..?.తులం బంగారం కోసం అమ్ముడు పోయారని మహిళలను అవమానించిన కేసీఆర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి.సీఎం రేవంత్...కేసీఆర్ ముఖాముఖి చర్చకు సిద్దమా..?.నువ్వు చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు...ఏడాదికి 50 వేల కోట్లు అప్పులకే కడుతున్నారు సీఎం రేవంత్. నువ్వు అప్పులు చేయకపోతే... మిత్తి డబ్బులు రైతులకు... మహిళా సంఘాల కు ఇచ్చే వాళ్ళం కదా..!కేసీఆర్ వి భక్వాస్ మాటలు. ఫార్మ్ హౌస్ లో కూర్చొని ప్రజల్ని ఎలా మోసం చేయాలని ప్రాక్టీస్ చేస్తున్నారు. కేసీఆర్...నువ్వు కాంగ్రెస్ ను కొట్టడం కాదు..నీకు మేమే దట్టి కొడతాం. కేసీఆర్ జిమ్మేధార్ లేని మనిషి అన్నారు.

## ఉత్తమ డ్రైవర్, కండక్టర్లకు సన్మానం

నారాయణఖేడ్, జనవరి 31 సిరి న్యూస్:

నెల రోజులపాటు జరిగిన రోడ్డు భద్రత మహోత్సవాలు శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఉత్తమ కండక్టర్ డ్రైవర్ మెకానిక్ లకు నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించారు. ఉత్తమ ఎలక్ట్రిషన్ గా కిషన్ ప్రసాద్. ఉత్తమ కె ఎమ్ పి ఎల్ మెకానిక్ నరసింహులు. ఉత్తమ డ్రైవరులు ఎలాంటి యాక్సిడెంట్ లేకుండా మంచి డిజిల్ ఆదా సాధించిన. ఎస్ కే సయ్యద్. మల్కయ్య. పి సంగయ్య లకు ఎమ్మెల్యే.. డిపో మేనేజర్ మల్లేశం. సన్మానించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్. ఎం ఈ ఓ నాగారం శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు, మెకానికల్ ఇంజనీర్



దశరథరావు. టీ ఐ నందులల్. డీసీ.న్. రాములు. సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, భాస్కర్. విట్టల్,రాధాకృష్ణ, శివశంకర్ పాల్గొన్నారు.

## ముదిరాజుల మహాసభ విజయవంతం చేయాలి

**హత్నూర, జనవరి 31 సిరి న్యూస్** ఈ నెల 5న నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ లో జరిగే ముదిరాజుల మహాసభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంక్షేమ సమితి నాయకులు కోరారు. గురువారం హత్నూర మండలం బోరపట్ల లో ఏర్పాటు చేసిన ముదిరాజు ముఖ్యకార్యకర్తల సమావేశంలో రాష్ట్ర ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కన్వీనర్ నారాయణ మాట్లాడుతూ ముదిరాజులు ఏకతాటిపై నిలబడి హక్కుల కోసం పోరాడాలని తెలిపారు.. అదేవిధంగా ముదిరాజులను బీసీడీ నుంచి బీసీఏ గ్రూప్లో చేర్చే వరకు ఐక్యమత్యంతో పోరాడాలన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రం లోని సాయి కృష్ణ గార్డెన్లో ఈనెల 5న నిర్వహించ తలపెట్టిన ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ఆంజనేయులు, కృష్ణ, సంతోష్, రాజేందర్, ఆగమయ్య, నరేందర,రవికుమార్, కిష్టయ్య ఉన్నారు.



## బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

### శివంపేట తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ



**శివంపేట్ జనవరి 31 (సిరి న్యూస్ )** శివంపేట మండలం ఎదులాపూర్ గ్రామంలో శివంపేట్ తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ పత్రిక సమావేశం నిర్వహించారు. బీసీల కుల గణన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి . అలాగే గ్రామాలలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి ఒక సంవత్సరం కావస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ఇచ్చిన హామీల ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలి. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ స్వపరిపాలన దిశగా తండాలను గ్రామ పంచాయితీలు చేయడం జరిగింది. పల్లెలలో తండాలలో అభివృద్ధి పనులు కుంటూపడిపోయింది. ప్రభుత్వం తరఫున ఎలాంటి సౌకర్యం అందేటట్లు లేదు, గ్రామాలలో తడి చెత్త పొడుచుట తీసుకోవడానికి ప్రత్యేక ట్రాక్టర్లు సమకూర్చిన ఫలితం లేకుండా పోయింది. గ్రామపంచాయతీలో నిధులు లేక పంచాయతీ కార్యదర్శులు తన సొంత డబ్బులు పెట్టి టాక్టర్లను డీజిల్ పోసి నడుపుతున్న పరిస్థితిగా మారింది. 10 సంవత్సరాల నిర్మాణం చేసుకున్న గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత లేకుండా పోయింది తక్షణమే ప్రభుత్వం స్పందించి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని శివంపేట్ తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ రాజు నాయక్, రంగీలా ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజాయుద్ధనౌక గద్దర్ ఘన నివాళి

**గుమ్మడిదల, జనవరి 31 సిరి న్యూస్** గుమ్మడిదల మున్సిపాలిటిలోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద ప్రజాయుద్ధనౌక గద్దర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ప్రజా యుద్దనౌక పాటల పెద్దన్న గద్దర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాటల గాయకుడు ఎల్లయ్య మాట్లాడుతూ గద్దర్ జీవితమంతా త్యాగాల మాగాణి పోరాటాల సూర్యుడని అన్నారు. ఉద్యమాల తొలిపొద్దు ప్రశ్నించె గోంతుక పాటల పూతోట మలిదశ తెలంగాణ ఉద్యమంలో యావత్ ప్రపంచ స్థాయిలో ఓవేలుగు వెలిగిన దళిత భహుజన ఉద్యమ కేరటం గద్దర్ స్మృతులు యాదిజేసుకోని ఆయన ఆశయాల పల్లకినీ మోసుకెల్తామని ఈ సందర్భంగా స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, దేవదాయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, తుడుం శ్రీనివాస్, జన చైతన్య కళా సంస్థ వ్యవస్థాపకులు.వి.యం.ఎల్లయ్య నీరుడి రమేష్ శివకుమార్ తేలు నరసింహ మాలల హక్కుల సాదన సమితి వ్యవస్థాపకులు బొమ్మల మైసయ్య, రాష్ట్ర యువజన సంఘాల సమితి ప్రతినిధులు మంద భాస్కర్ రెడ్డి. బహుజనగలం రాష్ట్ర అధ్యక్షులు నిరుడు విష్ణువర్ధన్ మల్లెపల్లి ప్రకాష్. బాల్ రాజ్ చేన్నంశెట్టి సూర్యనారాయణ, , ఎండి అన్వర్, రమణ రెడ్డి తదీ తరులు పాల్గోన్నారు,.

# నూతన ఆవిష్కరణలకు ప్రభుత్వ ప్రోత్సాహం

- భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి
- ఆధునిక సాంకేతికత వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి
- విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సహాయం
- కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్
- ఐఐటీని సందర్శించిన కేరళ గవర్నర్



**సంగారెడ్డి, జనవరి 31 సిరి న్యూస్:** ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీహైదరాబాద్ (కంది) ని సందర్శించిన కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు గవర్నర్‌కు పుష్పగుచ్చం అందించి సాదరంగా స్వాగతం పలికారు. ఐఐటీ క్యాంపస్‌లో గవర్నర్ పర్యటన సందర్భంగా అధ్యాపకులతో పాటు ఇతర అధికారులు పెద్ద ఎత్తున హాజరై స్వాగతం పలికారు .ఈ సందర్భముగా జిల్లా అభివృద్ధికి సంబంధించి ఐఐటీ తో భాగస్వామ్య అవకాశాల గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భముగా కళాశాల డైరెక్టర్ నూతన పరిశోధనలు, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు, ఐఐటీ నుంచి ప్రభుత్వ రంగ అభివృద్ధికి తోడ్పాటు వంటి విష యాలపై గవర్నర్‌కు వివరించారు. ఐఐటీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్ లో అత్యాధునిక పరిశోధనలు, స్టార్టప్ సహకారాలు, పరిశ్రమలతో భాగస్వామ్యాల గురించి గవర్నర్‌కు వివరించారు. ముఖ్యంగా ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్ ఫ్యూయల్ టెక్నాలజీ తదితర రంగాల్లో ఐఐటీ చేస్తున్న పరిశోధనలపై ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భముగా గవర్నర్ మాట్లాడుతూ భవిష్యత్ భారతదేశ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలి. ఆధునిక సాంకేతికత వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లు ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సహాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్, ప్రోఫిసర్ బిఎస్ మూర్తి , అదనపు ఎస్పీ సంజీవరావు ,ఆర్డీఓ రవీందర్ రెడ్డి , డిఎస్పీ సత్తియ్య, కంది తహసీల్దార్ విజయలక్ష్మి ,డిటి మల్లయ్య , పాల్గొన్నారు

# లేబర్ ఆఫీసర్ రుబాబు..

- చుట్టపు చూపుగా విధులకు హాజరు..
- కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపణలు

**నారాయణఖేడ్ జనవరి 31 (సిరి న్యూస్)** తెల్లరేషన్ కార్డ్ ఉన్న ప్రతీ ఒక్కరికి లేబర్ కార్డ్ ఇవ్వాలని నిబంధనలు ఉన్న అధికారి మాత్రం తన ఇష్టారాజ్యంగ ప్రవర్తిస్తున్నాడు. దీంతో కార్మిక కర్షకులు చెప్పులు అరిగేలా ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారని సిపిఐ నాయకుడు చిరంజీవి తెలిపారు.చిరంజీవి మాట్లాడుతూ కార్డ్ కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని డాక్యుమెంట్స్ తీసుకోచ్చిన వారందరికీ చేతులు, కాళ్ళు చూపించు నీ చేతులకు మట్టిలేదు, కాళ్లకు దుమ్ములేదు, నీ బట్టలు తెల్లగా ఉన్నాయి, చెప్పులు మంచివి వేశావు కాబట్టి నువ్వు లేబర్ కావు అనీ, నిరుపేద లేబర్ ని నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. అదేవిధంగా ప్రతీ పేపర్ పై గెజిటెడ్ సంతకం కావాలి లేనియెడల చెల్లుబాటు కాదు. అని వెనక్కి పంపిస్తున్నాడు అప్పుడప్పుడు మాత్రమే విధులకు హాజరయ్యే ఈ అధికారి ఆ కార్యాలయం కూడా ఎక్కడో మూలన విసిరేసినట్టు ఉండడంతో ఏ అధికారి కన్ను ఆ కార్యాలయం మీద పడకపోవడంతో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా తయారయింది అని పలువురు కార్మికులు విమర్శిస్తున్నారు. ఆన్లైన్ అయినా తర్వాత కార్డ్ కోసం వచ్చిన వారిని హైదరాబాద్ ఆఫీసుకు వెళ్ళండి అంటూ బెదిరిస్తున్నారు.కార్మికులు గట్టిగ మాట్లాడితే ఇక్కడి నుండి ఈ కార్యాలయాన్ని తీసేస్తాము సంగారెడ్డి, హైదరాబాద్ వెళ్లి పనులు చేసుకోండి అని లేబర్ను తిప్పి పంపిస్తున్నాడనీ సిపిఐ నాయకుడు చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు అశోక్, విజయ్, నరేష్, యాదగిరి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.







## వాసవి మాత అమ్మ వారికి సామూహిక కుంకుమార్చన..

**నారాయణఖేడ్ జనవరి 31 (సిరి న్యూస్)**

పట్టణంలోని సాయిబాబా ఆలయం ఆవరణలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన మహిళలు. ఈ సందర్భంగా పురోహితులు మోహన్ జోషి వాసవి మాత యొక్క జీవిత చరిత్రను ఆమె త్యాగ నిరతిని వివరించారు. అంతకుముందు అమ్మవారికి అలంకరణ అభిషేకం ఓడి బియ్యం సమర్పణ కార్యక్రమాలతో పాటు మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం అనంతరం మహా ప్రసాదాన్ని వితరణ చేశారు.

# నా దెబ్బకు కాంగ్రెస్ తట్టుకోలేదు!

## నేను మౌనంగా ఉంటే తమాషా చేస్తుండ్రు



- తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారు
- కాంగ్రెసోళ్లు దొరికితే ప్రజలు కొట్టేలా ఉన్నారు..
- ఫిబ్రవరిలో భారీ సభ పెడతా..
- జహీరాబాద్ బీఆర్ఎస్ నేతలతో మాజీ సీఎం కేసీఆర్

**ఝరాసంగం, జనవరి 31(సిరిన్యూస్)**ః తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని...తాను మౌనంగా ఉన్నా...అన్నీ గంభీరంగా చూస్తున్న...నేను కొట్టే దెబ్బకు కాంగ్రెస్ తట్టుకోలేదని మాజీ సీఎం కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎర్రవల్లిలోని తన ఫాంహౌజ్ లో జహీరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. జహీరాబాద్ నుండి బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రగా ఎర్రవల్లి ఫాంహౌజ్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా డిసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ...ఇన్ని రోజులు నేను మౌనంగా ఉన్నానని, గంభీరంగా అన్నీ గమనిస్తున్నానని తెలిపారు. నేను కొడితే మామూలుగా ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల సంతోషంగా లేరని, మళ్లీ కరెంటు కోతలు, మంచినీటి సమస్యలు మొదలయ్యాయని తెలిపారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని...కాంగ్రెస్ వాళ్లు దొరికితే ప్రజలు కొట్టేటట్టు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ వాళ్ళు పోలింగ్ పెడితే మనకి ఎక్కువ ఓటింగ్ వచ్చిందని ముందుముందు మనదే విజయమని స్పష్టం చేశారు. నేను ముందే చెప్పాను..ప్రజలు వినలేదు.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకి రాంరాం.. దళిత బంధుకి జై భీమ్ అని ఆనాడే చెప్పాను...కేవలం తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటేశారని విమర్శించారు. రాబోయే రోజుల్లో విజయం మనదే, మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భూముల ధరలు అమాంతం పడిపోయాయని, రాష్ట్రం అథోగతి పాలైందన్నారు. ఫిబ్రవరి నెలలో భారీ సభ పెడదాం మీరంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ముస్లింలను ఓట్ల కోసం వాడుకుంటుందని, తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డ మనోడేనని తెలిపారు. ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఉన్నాయి..వాటిని ఎండ బెడుతున్నారని చెప్పారు. సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలవలేదని, కాంగ్రెస్ పాలనపై అంతట అసంతృప్తి నెలకొందని, అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. ప్రస్తుతం పథకాలన్నీ గంగలో కలిశాయి.. కరోనా టైంలో కూడా మన ప్రభుత్వం రైతుబంధు ఆపలేదని గుర్తు చేశారు. అనంతరం ఝరసంఘం నుండి పాదయాత్రగా దాదాపు 140 కిలోమీటర్ల వరకు తన బృందం తనను కలవడానికి వచ్చిన మ్యాదేపల్లి మాజీ సర్పంచ్ పరమేష్ పాటిల్ బృందాన్ని అభినందించారు.



# మాజీ సీఎం కేసీఆర్‌ని కలిసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ను సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు.మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి నేతృత్వంలో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లి కలిశారు.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ కోసం అందరు కృషి చేయాలని మాజీ సీఎం కెసిఆర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు చేరవేయాలి , రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. నేను కొడితే మాములుగా ఉండదు. గట్టిగా కొట్టడం నా అలవాటు.. మాములుగా కాదు గట్టిగా కొడుతా.. అని కెసిఆర్ వ్యాఖ్యానించారు.కెసిఆర్ ని కలసిన వారిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, టీఎస్జీవోస్ ,మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నక్క మంజులత నాగరాజ్ గౌడ్, రామప్ప, లావణ్య ప్రభూ గౌడ్, విష్ణువర్దన్, పవన్, శ్రవంతి విఠల్, శ్రీకాంత్, లక్ష్మణ్, అశ్విన్, విఠల్, నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి హరీష్ రావుని కలసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి, జనవరి 31 ( సిరి న్యూస్ )** హైదరాబాద్ లో మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, సంగారెడ్డి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి పాటుపడి ఇటీవల కౌన్సిలర్ గా పదవీకాలం ముగించుకున్న సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో కలసి హరిష్ రావుని కలిశారు. అవకాశం కల్పించి పట్టణ అభివృద్ధికి భాగస్వామ్యం కల్పించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కి,. హరీష్ రావుకి, కెసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**రామచంద్రాపురం, జనవరి 31 సిరి న్యూస్:** నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కామారతి సమేత బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా జరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు దైవచింతనను పెంపొందించుకోవాలని కోరారు. నియోజకవర్గం వ్యాప్తంగా పరమత సహనాన్ని పెంపొందిస్తూ ఆలయాలు చర్చిలు మసీదులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోమిరెడ్డి,. మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆదర్శ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్యామ్ రావు, ఉమేష్, శ్రీనివాస్, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన పట్లోళ్ల వెంకట్ రెడ్డి



**నారాయ ణ ఖేడ్, జనవరి 31 (సిరి న్యూస్)** చిదం శ్రీకాంత్ అనే వ్యక్తి కారులో బీదర్ నుండి జహీరాబాద్, వెళుతుండగా మార్గ మధ్యలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడంతో తలకు తీవ్ర గాయాల య్యాయి. ఆయనను హైదరాబాదు లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు శ్రీకాంత్ కు రక్తం అవసరమని సూచించడంతో సామాజిక సేవా కార్యకర్త అయినటువంటి ఓం ప్రకాష్‌కు ఈ విషయం తెలపడంతో ఆయన సోషల్ మీడియా గ్రూపులో ఈ విషయం తెలుపగా దాన్ని చూసిన పట్లోళ వెంకట్ రెడ్డి హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ కి వెళ్లి రక్తదానంచేశారు. ఆపద్బాంధవుడిగా ఆపదలోవున్న ఓ నిండు ప్రాణాన్ని బ్రతికించారు. రక్తదానం చేసిన పట్లోళ్ల వెంకట్ రెడ్డి, కి సామాజిక సేవ కార్యకర్త ఓం ప్రకాష్ ధన్యవాదాలు తెలియ చేశారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు

**రామాయంపేట జనవరి 31 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పుష్కర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ పుష్కర బ్రహ్మోత్సవాలకు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక గాంధీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ స్వామి పూజా కార్యక్రమాన్ని చిన్న జీయర్ స్వామి చేతిలో మీదుగా ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషిలో దేవుడు ఉంటాడని మనుషులకు తిండి పెట్టడానికి భగవంతుడు వస్తాడని అన్నారు. విగ్రహ రూపంలో భగవంతుని చూడాలని, ఇలాంటి దేహాన్ని తాను తయారు చేసుకుంటాడో అలాంటి నియమాలనే భగవంతుడు పాటిస్తాడని, అదే రూపంలో దర్శ



నమిస్తారని అన్నారు. ధర్మాన్ని ఆచరించాలి అదే రక్షణ కవచమని ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో మహిళలు బయటకి వచ్చేవారు కాదని, నేడు సామూహిక పూజా కార్యక్రమాలతో



ఆధ్యాత్మిక కేంద్రాలను తయారు చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**హత్నూర జనవరి 31 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచనూర్ శివారులోని సంగారెడ్డి నర్సాపూర్ ప్రధాన రోడ్డుపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హత్నూర మండలం సాదుల్ నగర్ గ్రామానికి చెందిన కండ్లపల్లి ప్రభాకర్(22) ఇస్మాయిల్ ఖాన్ పెట్ గ్రామ శివారులోని ప్రైవేట్ కంపెనీలో డ్యూటీ ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా గుండ్ల మాస్నూర్ వద్ద నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డుపై ఆటో బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయి అక్కడికక్కడ మృతి చెందాడు. ప్రభాకర్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి.





# జాతీయ ఉపాధి హామీ పనులపై ప్రత్యేక సమావేశం..

**రామాయంపేట, జనవరి 31 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం రోజు 15వ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సామాజిక తనిఖీలో భాగంగా ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా డిఆర్డిఓ శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండలంలోని 15 గ్రామాలలో ఉపాధి హామీ పనులు అభివృద్ధిపై ఫీల్డ్ అసిస్టెంట్లతో విచారణ చేపట్టి సమగ్ర సమాచారం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉపాధి పనుల్లో కూలీలు ఎవరు పని చేస్తున్నారు. జాబ్ కార్డు ఆధారంగా ఎవరు పని చేయడం లేదని అడిగి పూర్తి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శాజీలోద్దీన్, జిల్లా డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఏపీఎంలు ఫీల్డ్ అసిస్టెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానం

**రామాయంపేట జనవరి 31 (సిరి న్యూస్)** తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ గత పది ఏళ్లలో తెలంగాణ మున్సిపాలిటీలో చేసిన పని భారతదేశంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఘంటా పదంగా విశ్వాసంతో చెబుతున్నానని అయన అన్నారు. మున్సిపల్ చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు పదవులు శాశ్వతం కాదు ప్రజల కోసం పనిచేసే మంచి నాయకుడిగా ప్రతి ఒక్కరు పని చేయాలని అయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30% గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో అవార్డు పొందుకున్న ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా అయ్యేంత వరకు మీరు మళ్లీ మున్సిపాలిటీలను చైర్మన్‌లుగా కైవసం చేసుకునే వరకు పోరాడాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ను శాలువా కప్పి వారికి జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మినిస్టర్లు, మంత్రులు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

